# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల ..

# దర్పణం



## శ్రీ వికృతినామ ఉగాది మరియు శ్రీరామ నవమి

## శుభాకాంక్షలు




# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

## వికృతినామ ఉగాది వేడుకలు

మంగళవారము, మార్చి 16, 2010.

**ముఖ్య అతిథి :** శ్రీ జొన్నవిత్తుల రామ లింగేశ్వర రావు

నిరంతర ప్రయోగశీలి, కవితాతపస్వి, ప్రముఖ కవి, సినీగేయ రచయిత



### కార్యక్రమము

సా॥ 5.30 గం॥లకు : పంచాంగ శ్రవణము, ఉగాది పచ్చడి వితరణ

సా॥ 7 గం॥లకు : కవి సమ్మేళనము

సా॥ 8 గం॥ల నుండి : స్వర మాధురి మ్యూజిక్ గ్రూప్ సమర్పించు సినీ సంగీత విభావరి.

### వేదిక

ది బొంబాయి ఆంధ్ర మహాసభ ప్రాంగణము, దాదర్

అందరూ ఆహ్వానితులే ...

కార్యక్రమానంతరం ఆత్మీయ భోజనం స్వీకరించండి.

ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
The Bombay Andhra Mahasabha & Gymkhana
10-C, Lakhamsi Napoo Road, Dadar (E), Mumbai - 400014. Tel. 24144377 / 24144388, Fax: 24119832.

# మా మాట

సభ్యులందరికీ నమస్కారం..!

ముందుగా సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు, విశ్వవ్యాప్తంగా వ్యాపించియున్న తెలుగు ప్రజలందరికీ వికృతి నామ యుగాది, శ్రీరామ నవమి శుభాకాంక్షలు...

ముఖ్యంగా దేశమహిళలకు మహాసభ తరపున అభినందనలు అందించాలనుకుంటున్నాము. ఈ మధ్యే పార్లమెంటులో ఎగువ సభలో మహిళాభ్యున్నతికై చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌లకు చెందిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకోవడం జరిగింది. ఇది ఖచ్చితంగా మహిళలకు ఎంతో సంతోషకరమైన విషయం. మహాసభ ఎన్నికల్లో కూడా అలాంటి రిజర్వేషన్‌లు ముమ్ముందు జరిగే అవకాశాలు రావొచ్చు. ఏది ఏమైనా ఇది యావత్ మహిళలు ఆనందించాల్సిన సందర్భం. అందరికీ మరొక్కసారి అభినందనలు.

దర్పణం పట్ల సభ్యులు చూపిస్తున్న ఆదరణ మాకు ఎంతో ఆనందాన్ని కలిగించడమే కాకుండా మా బాధ్యతను మాకు గుర్తు చేస్తోంది. మీరు ఇలాగే దర్పణం పట్ల ఆదరణ చూపిస్తూ ఇటు మాకు,తద్వారా తెలుగు భాషావికాసాలకు సహకరించాలని కోరుకుంటున్నాం. స్థానిక రచయితలు తమ రచనలు పంపేందుకు ఎలాంటి సంకోచం పెట్టుకోవద్దనీ, దర్పణానికి తమ రచనలు పంపించి సాహిత్య రంగంలో తమ స్థానాన్నిసుస్థిరం చేసుకునే అవకాశాన్ని పొందాలని ఆశిస్తున్నాం.

ఇంకో విషయం ఏమిటంటే తెలుగువారి స్వాభిమానానికి ప్రతీక అయిన మహాసభను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నాం. ఎన్నో ఏండ్లుగా పునర్నిర్మాణానికి చెందిన పనులు చేపట్టకపోవడం జరిగింది. మిగతా సంస్థలెన్నో సమయానుకూలంగా తమ కార్యాలయాల్ని పునరుద్ధరించుకున్న విషయం మీ అందరికీ తెలిసిందే. ఆంధ్రమహాసభ కూడా ఈ గ్లోబలైజేషన్ యుగంలో ప్రపంచ సంస్థల సరసన నిలబడాలన్నదే మా ఆకాంక్ష. ఈ విషయంలో మేం చేసిన కృషిని త్వరలోనే సభ్యుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నాం. ఈ అంశంలో రాజకీయాలు, సంస్థాగత విబేధాలు పక్కన పెట్టి సభోన్నతిని దృష్టిలో పెట్టుకొని సహకరిస్తారనీ ఆశిస్తున్నాం.

పదవులు అధికారం శాశ్వతం కాదనే విషయం మనందరికీ తెలిసిందే. కానీ చిత్తశుద్ధితో సభా సంక్షేమం కోసం, సభ పునర్నిర్మాణం కోసం మేం చేపట్టే చర్యలు ముందు తరాల తెలుగు వారందరికీ బహుళ ప్రయోజనాలు కలిగించే విధంగా ఉండాలని మా ఆకాంక్ష, మా సదుద్దేశాన్ని సహృదయంతో అర్థం చేసుకుని రాబోయే కాలంలో మాకు మీరు 'అండదండగా నిలిచి ముందుతరాల వారికి మనం ఆదర్శంగా నిలిచే అవకాశాన్ని పొందాలని మా విన్నపం.

మనందరి లక్ష్యం ఒక్కటే... ఆంధ్రమహాసభ దేశవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ గర్వకారణంగా ఎదగాలనీ..! ముంబై తెలుగువారి భాషాభిమానాల్ని, తెలుగు దనాన్ని ఈ ప్రపంచం గుర్తించాలనీ..!

రండి.. కలసి ప్రయత్నిద్దాం..! కలిసి విజయం సాధిద్దాం,..! యజ్ఞం మనదే... యజ్ఞ సమిధలం మనమే..!!

అందరికి శుభమగుగాక..!!!

డా॥ జి. హరికిషన్
(అధ్యక్షుడు)

భోగి సహదేవ్
(ప్రధాన కార్యదర్శి)



సారథ్యం - డా॥ జి. హరికిషన్

ప్రధాన సంపాదకులు - భోగి సహదేవ్

# జరగబోయో కార్యక్రమాలు COMING EVENTS

**16-3-2010, మంగళవారము సాయత్రం 5.30 గంటలకు**



విక్రుతి నామ సంవత్సర **ఉగాది వేడుకలు..**

కార్యక్రమాలు :- పంచాంగ శ్రవణము & పచ్చడి వితరణ, కవి సమ్మేళనము మరియు స్వరమాధురి సమర్పించు.. సుమధుర సినీ సంగీత విభావరి.

**ముఖ్య అతిథి :- శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు**, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత, దర్శకులు



**16-3-2010, Tuesday, Evening 5.30 pm:** Vikruti Nama Samvatsara ***Ugadi Celebrations***

*Programs:* Ugadi Pacchadi Distribution Kavi Sammelanam, Musical Orchestra by Swara Madhuri Group.

*Chief Guest:* Shri Jonnavittula Ramalingeshwara Rao *(Eminent Poet and Film Lyricist)*

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

## శ్రీ వేంకటేశ్వర పూజా మందిర్ ట్రస్టు, ముంబయి (రిజిస్టర్డు)



# ఆహ్వానము



స్వస్తిశ్రీ చాంద్రమాన విక్రుతి నామ సంవత్సర చైత్రశుద్ధ నవమీ
తేది 24-03-2010, బుధవారం ఉదయం 10 గంటల నుండి 12.30 ని॥ వరకు
ఆర్ద్రానక్షత్రయుక్త అభిజిత్‌లగ్న మందు

# శ్రీ సీతారామ కల్యాణమహోత్సవము

జరుగును గాన సభ్యులందరూ విచ్చేసి, భగవత్సేవలో పాల్గొని ఆశీశ్శులు పొందగలరు.
తదనంతరం విజయవాడ (తాడేపల్లి)

## పూజ్య శ్రీశ్రీశ్రీ మాతా శివచైతన్యానంద గారిచే

ప్రవచన కార్యక్రమములకు భక్తులందరు విచ్చేసి కార్యక్రమములు
జయప్రదం కావించి తదనంతరం
ప్రసాద వినియోగంలో కూడ పాల్గొన వలసిందిగా కోరుచున్నాము

# ఉగాది గీతం

పువ్వుల స్వప్నాలు లేవు
ఆకుల అనుభూతులూ లేవు
అన్నీ రాలిపోయాయి
చెట్టు నిజరూపంతో
కొమ్మల చేతులెత్తి అర్థించింది
ఇక ప్రకృతి కరుణించకుండా వుంటుందా?

మండుటెండలూ
మల్లెపూలూ
కలిసే నడిచొచ్చాయి
ఎండలు ఎంతో ఆర్భాటంగా
మల్లెపూలు మహా నిశ్శబ్దంగా
ఎవరో తలుపు తట్టారు పొద్దున్నే
తలుపు తీయగానే
ఇంకేముంది
గుప్పుమనే వేపపూల పరిమళంలా
వసంతం!
అలా మామిడితోటలోకి తొంగిచూసాను
కోయిలలు కొలువు దీరి
ఆకుపచ్చని రాగాలను ఆలపిస్తున్నాయి
సకల రంగులద్దుకున్న
సీతాకోక చిలుకలు
పూలను వెక్కిరిస్తూ
చిరుగాలి వీపు మీద షికార్లు చేస్తున్నాయి

ప్రకృతి ఎప్పుడూ సహజమే
మనిషే అర్థం కాదు
తల మీద నీడలాంటి
పచ్చని చెట్లను నరికేసి
గుక్కెడు నీళ్ల కోసం
నేలగుండెను తవ్విపోస్తున్నాడు
నదీ జాలాలను
సాగరానికి మళ్లీ అంపకం చేసి
బీటలువారిన చెరువుల్లో
వెర్రిగా జలాన్ని అన్వేషిస్తున్నాడు

ఎన్ని ఉగాదులొచ్చినా
రైతు గుండెల్లో
ఎడారులే మార్మోగుతున్నాయి

ఎన్ని పండుగలైనా
కరువు ఋతువులో దండగే
ఉగాది పచ్చడిలో
సామాన్యుడి నోటికి
చేదు మాత్రమే మిగిలింది

నా చిన్నప్పుడు
ఉగాది వచ్చిందంటే సందడే సందడి
పట్టు పరికిణీ
పూలజడా
అమ్మ చేసిన ఉగాది పచ్చడి
నెయ్యితో కలిపి తిన్న బొబ్బట్లు
ఆ రుచులన్నీ
నా అక్షరాలకు ఇంకా అంటుకునే వున్నాయి

బడి ముందు
ముసలమ్మ అమ్మే
పుల్లమామిడి ముక్కలకు
ఉప్పుకారం అద్దుకు తిన్న అనుభూతి
పిల్లలూ
మీ పిజ్జాల్లో దొరుకుతుందా?

పండగ రోజు పిల్లలమంతా
హరివిల్లులోని ఏడు రంగుల్లా
ఇల్లిల్లూ తిరిగి చేసిన అల్లరి
ఏ టీవి ఛానల్లోనైనా కనిపిస్తుందా?
ఇప్పుడవన్నీ
నిరుడు కురిసిన హిమసమూహములే

కోసి పెట్టుకున్న నా అనుభావాల పంటను
పసలుగా కట్టి ఎవరో ఎత్తుకుపోయారు
అక్కడక్కడా
మిగిలిపోయిన పరిగె కంకుల్లా
జ్ఞాపకాలు.

అయితేనేం
ఆశ శ్వాసలాంటిది
ఏదో మంచి జరుగుతుందనే
భ్రమే లేకపోతే
మనిషి ఎప్పుడో నీరుకారి పొయ్యేవాడు
నాకు నిరాశ లేదు
ఈ వికృతి ఉగాదినాడైనా
మనం
రేపటి వెలుగుల కోసం కలలు కందాం
సమస్యల పగ్గాలు చేతబట్టి
కాలానికెదురొడ్డే
వినూత్న ఆశయానికి
స్వాగత తోరణాలు కడదాం
మనస్సుల్లో చిగురించే మంచితనానికి
ఆహ్వానం పలుకుదాం
ఎర్రెర్రని చిగుళ్లతో
ప్రకృతికి హారతి పట్టే
సౌందర్య హేల!
ఈ ఉగాది వేళ!!

విజయభావనకు
అడపడుచుగా వచ్చాను
అన్నదమ్ములకు
ఉగాది శుభాకాంక్షలు తెచ్చాను
అందుకోండి నా నమస్కారం
ఇదే ఈనాటి వికృతి సంస్కారం

– ఎస్. అరుణ



# జరిగిన కార్యక్రమాల దర్పణం

## తేది 19, 20-2-2010, శుక్ర, శనివారం "మరో మొహంజదారో", "కన్యాశుల్కం" నాటిక ప్రదర్శన



సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా స్వర్గీయ గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకానికి ఇప్పటికీ ప్రేక్షకుల ఆదరణ తగ్గడం లేదని ప్రముఖ రంగస్థల కళాకారుడు ఎం.పి.శర్మ పేర్కొన్నారు. ది బొంబాయి ఆంధ్రమహాసభ అండ్ జింఖానా ఆధ్వర్యంలో నిర్వహించిన నాటక ప్రదర్శనలను పురస్కరించుకొని శనివారం సాయంత్రం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ... 1892లో తొలి ప్రదర్శన జరిగిన కన్యాశుల్కం నాటకం ఆనాటి ప్రేక్షకులను ఆకట్టుకొని, ఈ నాటికీ అంతటి ప్రేక్షకాదరణ పొందుతూనే ఉందన్నారు.

అద్భుతమైన నటనతో పాత్రధారులందరూ నాటకం రక్తి కట్టించారని 'రసరంజని' నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ అధ్యక్షుడు డాక్టర్ జి. హరికిషన్, ఎల్.వి.రావు (బి.ఓ.టి) మహిళా శాఖ అధ్యక్షురాలు ఎస్. వాణిగావ్, రసరంజని కార్యదర్శి ముట్నూరి కామేశ్వర రావు, నాటక దర్శకులు మిక్కిలి ఫ్రాన్సిస్ (మరో మొహంజదారో), బి.నారాయణ (కన్యాశుల్కం) ఆశీనులయ్యారు. అధ్యక్షుడు జి. హరికిషన్ రసరంజని సభ్యులకు అభినందనలు తెలుపుతూ... ముమ్ముందు స్థానిక కళాకారుల తోడ్పాటుతో పౌరాణిక నాటకాల ప్రదర్శనకు తమ ప్రోత్సాహం అందిస్తామన్నారు. శుక్ర, శనివారాల్లో 'రసరంజని' సభ్యులు తమ నటనా కౌశల్యంతో ముంబైలోని నాటక ప్రియులను ఆకట్టుకున్నారని. తమ కరతాళ ధ్వనులతో ప్రోత్సాహించిన తెలుగు ప్రజలందరికీ ముట్నూరి కామేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.



తొలుత మహాసభ సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరరావు ఆహూతులకు ఆహ్వానం పలికారు. దీప ప్రజ్వలనానంతరం డాక్టర్. విజయసారథి నాటకాలను పరిచయం చేశారు. శుక్రవారం స్వర్గీయ ఎన్.ఆర్. నంది రచించిన 'మరో మొహంజదారో' నాటకం, శనివారం నాడు స్వర్గీయ గురజాడ అప్పారావు రచించిన 'కన్యాశుల్కం' నాటకాలను ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన రసరంజని కళాకారులు అద్భుతమైన నటనతో, చక్కని టీమ్ వర్క్‌తో ముంబై నాటక ప్రియుల మనసు దోచుకున్నారు. మరో మొహంజదారో, కన్యాశుల్కం రెండింటిలోనూ మిక్కిలి ఫ్రాన్సిస్, బి.నారాయణ, కె.నటరాజన్, ఎస్. కామేశ్వర శర్మ, సి. నారాయణస్వామి, మల్లాది వెంకట కుటుంబ శర్మ, ఎస్.ఎస్.రాజ శాస్త్రి, సురభి ప్రభావతి, కె.ఇందిర, టి.శ్రీలక్ష్మి, జ్ఞాన ప్రసూన, జీవనసాయి, సాయి సంకర్ష్ తదితరులు తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



దీనికి వెంకటేశ్వర్లు (సంగీతం), బి.వి.రావు (మేకప్), రామ శంకర శర్మ (రంగాలంకరణ) రవి, ప్రకాష్ (కో ఆర్డినేషన్) తమ సహకారం అందించారు.

## తేది 28-2-2010, ఆదివారం మహిళా శాఖ "త్యాగరాజ స్వరాంజలి"



ఆంధ్ర మహాసభ మహిళా శాఖవారు 28వ తేది ఆదివారం నాడు మధ్యాహ్నం 3 గంటల నుండి "త్యాగరాజ స్వరాంజలి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక కర్నాటక సంగీత కళాకారు లందరూ కలిసి "శ్రీ గణపతిం సేవింపరారే" అనే గణేష్ ప్రార్థనతో ప్రారంభించి తరువాత "జగదానంద కారక" ఆలపించారు. తరువాత కర్నాటక సంగీతంలో పేరుగాంచిన రమాజయంతి, పద్మావతీ త్యాగరాజు, లక్ష్మీమూర్తి, బానుమతి గార్లు త్యాగరాజ కీర్తనలు ఆలపించి శ్రోతలను అలరించారు. తదుపరి స్థానిక సంగీత కళాకారులు సరళారావు, కె. వరలక్ష్మి, పి. భారతలక్ష్మి, రాజ్యలక్ష్మి, ప్రమీల, విజయరావు, ప్రవీణ, లక్ష్మి, అరుణ్ తిరుపతి స్వామి, రామచంద్రమూర్తి మొదలగు ఇంకా ఎందరో గాయక, గాయనీమణులు, త్యాగరాజ



కీర్తనలు ఆలపించి ఆహుతులను అలరించారు. చివరిన అందరూ కలిసి "ఎందరో మహాను భావులు" కీర్తనతో కార్యక్రమము ముగించి, త్యాగరాజస్వామికి హారతులు పట్టారు. అందరూ ఎంతో చక్కగా ఈ కార్యక్రమానికి విచ్చేసి, త్యాగరాజస్వామికి స్వరాంజలి సమర్పించి, ఆహూతులను అలరించిన వారందరికీ మహిళాశాఖ అధ్యక్షురాలు ఎస్. వాణీరావు, కార్యదర్శి పి. భారతలక్ష్మి మరియు కార్యవర్గ సభ్యులందరూ ఎంతో ఘనంగా కానుకలిచ్చి సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. అందరికి ప్రసాదాలు పంచబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాలేనివారు విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమ మంతా ఎంతో ఘనంగా, విజయవంతంగా ముగిసింది.

## తేది 21-2-2010, ఆదివారం "శ్రీసత్యనారాయణ వ్రతము మరియు శ్రీ విష్ణు సహస్ర నామార్చన"









శ్రీసత్యనారాయణ వ్రతంలో సతీసమేతంగా పాల్గొన్న సభ్యులు

## తేది 08-03-2010, సోమవారం మహిళా శాఖ "అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు"



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ది బొంబయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా మహిళా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మహాసభ ప్రాంగణంలో ఉదయం 11 గంటల నుంచి జరిగిన ఈ వేడుకల్లో ముంబైకి చెందిన తెలుగు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా శాఖ అధ్యక్షురాలు సుసర్ల వాణీరావు, ప్రధాన కార్యదర్శి పొన్నూరి భారత లక్ష్మి తదితర కార్యవర్గసభ్యులు ఆహూతులను ఆహ్వానించారు. మహిళా దినోత్సవం



పురస్కరించుకుని నగరంలోని ప్రముఖ కర్నాటక సంగీత విద్వాంసురాలు పద్మావతి త్యాగరాజు, వీణ విద్వాంసురాలు గొబ్బూరి లీలావిఠల్, వర్ధమాన ఛాయాగ్రహకురాలు రాయచోటి శ్రీదేవిలను మెమెంటో, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత అంత్యాక్షరి, చమత్కారపు పొడుపు కథలు ఆకట్టుకున్నాయి. డి. హైమావతిరావ్ రచించి, కె.శోభారావు స్వరబద్ధం చేసిన 'మహిళలం – మహిళలం ప్రవాసాంధ్ర మహిళలం' అన్న పాటను కె.వరలక్ష్మి, పి.రాధిక,



పి. విజయారావ్ చక్కగా ఆలపించారు.

రాయచోటి శ్రీదేవి డిజిటల్ ఫోటో ప్రదర్శనను పద్మావతి త్యాగరాజు ప్రారంభించారు. వివిధ విషయాలపై శ్రీదేవి తీసిన డిజిటల్ ఛాయా చిత్రాలు కనువిందుచేశాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహాసభ అధ్యక్షుడు డాక్టర్. జి. హరికిషన్, ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్ తదితరులు విచ్చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మహిళా శాఖ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## చిట్టి చిట్కాలు

- 1. నెయ్యి తాజాగా ఉండాలంటే.... నిల్వ చేసిన డబ్బలో చిన్న బెల్లం ముక్క వేయాలి.
- 2. క్యాబేజి ఉడికినప్పుడు వచ్చే వాసన నచ్చకపోతే, ఆ కూర వండేటప్పుడు చిన్న అల్లం ముక్కవేస్తే సరి.
- 3. ఆవకాయ పచ్చడి జాడిలో కొంచెం బెల్లం పొడి చల్లితే బూజు పట్టదు.
- 4. ఇడ్లీ పిండి పులవకుండా ఉండాలంటే పిండిపై ఒక తమల పాకు ఉంచండి.

# మాతృశ్రీ శివచైతన్యానంద యోగిని జ్ఞానామృతవర్షిణి

స్వస్తిమాత్రఉత పిత్రేనోఅస్తు స్వస్తి గోభ్యో జగతే పురుషేభ్య తల్లిదండ్రులకు, గోవులకు, క్షేమం చేకూరుగాక! జగత్తుకు, మానవులందరకు శుభం కలుగుగాక!



ఎందరో కవులకు, విద్వాంసులకు, మహనీయులకు జన్మస్థలం ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లా, సదరు జిల్లా కాట్రావులపల్లి గ్రామంలో నివసించే శ్రీమతి రామలక్ష్మి – శ్రీ నారాయణమూర్తి పుణ్యదంపతుల గర్భశుక్తి ముక్తాఫలం చి॥ శివకుమారి జగజ్జనని అంశచే జన్మించిన ఈ బాలిక, ఎనిమిదో యేట దేవుడమ్మచే బ్రహ్మోపదేశం పొందింది.

ఈ మహనీయ మూర్తి శైశవ దశ నుండి మాతామహులు శ్రీ ఏలేటి వీర్రాజు గారి ప్రోత్సాహంతో ఆధ్యాత్మిక విద్యనభ్యసించి శ్రీ మద్భగవద్గీతను అనతికాలంలో అధ్యయనం చేసిరి. పూజ్యశ్రీ మాతా శివచైతన్యానంద, జిజ్ఞాసతో 1) శ్రీశ్రీశ్రీ మెహెర్ చైతన్యజీ మహరాజ్ (మండపేట) వారి కన్యాగురుకులంలో 2) శ్రీశ్రీశ్రీ బోధానందపురి మహరాజ్, భాగవతాది గ్రంథాలను శ్రీశ్రీశ్రీ యోగినీమాత వారి దివ్య సమ్ముఖంలో వేదాంత విద్యను, 3. మహామండలేశ్వర్ శ్రీశ్రీశ్రీ కాశికానందజీ మహరాజ్ వారి సన్నిధిలో వ్యాకరణమును నేర్చినారు. తదుపరి 100 జ్ఞానయజ్ఞాలను సమర్థవంతంగా పూర్తిచేసి, శ్రీ దత్త అవధూత పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారిచే "శ్రీశ్రీశ్రీ మాతా శివచైతన్యానంద" అనే దీక్షానామం, మహావాక్యోపదేశం స్వీకరించారు.


మాతృశ్రీ శివచైతన్యానందవారు పెద్దల పట్ల గౌరవం, గురువుల యెడ భక్తిశ్రద్ధలు, భగవానుని యందు ప్రేమ, తనయందు ఆత్మ విశ్వాసముతో 1991వ సంవత్సరం నుండి హైదరాబాద్ - విజయవాడ - బెంగుళూరు నగరాల్లో, కర్నాటక, ఒరిస్సా, ఆంధ్ర రాష్ట్రాలలో "భాగవత జ్ఞానయజ్ఞాలు నిర్వహించారు.

ఎవరు మీరు? ఏకులం? అని ఎవరైనా అడిగితే 'మీ కుమార్తెను, సోదరిని, మీ కులమే మేము, వ్యాకులం లేని కులం మాకులం' అని సౌహార్ధతతో, చిరునవ్వుతో జవాబు చెప్పేవారు. అర్ధ చాతుర్మాసంగా అరవైదినాలు అమ్మ కార్యక్రమం పూర్తిచేసి వెళుతూంటే, భక్తులు కన్నీటితో, అమ్మ ఆలింగనాలతో, ఆత్మీయతతో, ఆడబిడ్డకు వీడ్కోలు చెబుతున్నంత ఆవేదనతో సాగనంపేవారు.

విజయవాడ పరిసర ప్రాంతానికి శ్రీ మాతాజీ వారి సాన్నిధ్యం మేలని భావించి అందరూ కలిసి వారి వారి ఇళ్ల స్థలాలను, ధనాన్ని దానమిచ్చి సర్వసంగ పరిత్యాగిని అయిన శ్రీ మాతాజీవారికి 11.6 ఎకరాల నివేశన స్థలాన్ని సమర్పించి అమందానందంతో ధర్మ ప్రచారం చేస్తూ తిరిగే అమ్మను భక్తుల హృదయాల్లో బంధించారు.

1995వ సం॥లో ఆశ్రమ నిర్మాణానికి పూజ్యశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామివారు భూమి పూజ చేశారు. 1996 సం॥లో పూజ్యశ్రీ బోధానందపురి మహరాజ్ వారు శంకుస్థాపన చేశారు.

నిష్కల్మష హృదయుంతో, నిస్వార్థ సేవాతత్పరుడైన ఆంజనేయునికి అంతా రామమయమైతే జ్ఞానామృతవర్షిణి మాతా శ్రీ శివచైతన్యానంద యోగినికి అంతా ఆత్మారామమయం.



# PG INVESTMENT SHOP

website : www.pginvestus.com

## NEW PLAN

LIC
LIFE INSURANCE CORPORATION OF INDIA

# RUSH

**LIMITED PERIOD ONLY**

**PG - 90040 39150**

HIGHEST NAV OF 7 YEARS GUARANTEED

- Payment of highest NAV over the first 6 years or NAV at maturity, whichever is higher
- Policy Term : 8 years
- Premium Paying Terms : Single or 3 years
- Partial withdrawal facility available

LIC's Wealth plus

## PORTFOLIO PROFILES

• Life Insurance • General Insurance • Tax Returns • New Passport

**Medical Checkup Not Required**
Mediclaim Policy
Age upto 65 yrs. Cashless Benefit, Maternity Cover

**Pension Plan From LIC**
Decide your own retirement age. Invest now and retire wealth

**Just Pay Rs. 496/-**
Insured
10 Lakhs Cover for one year

Advt.

**Office :** B.D.D. Bldg. No.94, Shop No.20, Ground Floor, Worli, Mumbai - 18 | **Tel.:** 24913408

పంచాంగ శ్రవణము వల్ల రాబోయే శుభాశుభాలను తెలుసుకొని భగవంతుని శరణువేడి విపత్తులనుండి ఒడ్డునపడ వచ్చును. పంచాంగ శ్రవణం గంగాస్నాన ఫలాన్ని కలుగచేస్తోందని శాస్త్రాలు చెబుతున్నాయి.

ఉగాదికి పూర్ణకుంభదానము... దీనినే ధర్మకుంభమని అంటారు. దీనివల్ల రానున్న సంవత్సరం వరకు ఏ విధమైన ఇబ్బందులు లేక వచ్చే అన్ని ఒడిదుడుకులను అధిగమించి పూర్ణమనోరథులై అభీష్టసిద్ధిని పొందగలరని పురాణాలు చెబుతున్నాయి.

రాగితో కాని, పంచలోహంతో కాని చేసిన కలశం లేదా స్థోమత లేనివారు క్రొత్త కుండను గాని, రంగురంగులతో అలంకరించి 'కలశపూజ' చేసి పంచ పల్లవాలు వేసిన సుగంధ జలములతో చందనము, పుష్పాక్షతలు వేసి ఆవాహన చేసి పుణ్యావాచక మంత్రాలతో, ఒక పళ్ళెములో బియ్యముపోసి దానిని నిలబెట్టి క్రొత్త వస్త్రము చుట్టి పైన కొబ్బరి బోండమును (పసుపు, కుంకుమ, చందనము పెట్టి పసుపుదారముతో అలంకరించి) పెట్టి దాన్ని గురువుకు గాని, పురోహితునికి గాని, గుడిలోని విష్ణుమూర్తికి (యజ్ఞపురుషుడు)కి గాని దానమిచ్చి ఆశీస్సులు పొందాలి. దీనినే ధర్మ "ఘటదానం" లేదా "ప్రపాదానం" అని శాస్త్రాలు చెబుతున్నాయి.

ఋతురాజు వసంతం... వసంత ఋతువు ప్రారంభమయ్యేది. ఈ రోజునుంచే ఋతువులన్నింటి లోనికి రాజువంటిది వసంత ఋతువు. ఆమని అని కూడా దీనిని అందురు. అత్యంత మనోహరమైన ఋతువు ఇది. విరబూచిన మామిడిపై సుస్వర కోయిలలు అని కవులు వర్ణించినట్లు చైత్రనవోదయముతో పరి సరాలన్నీ రాగరంజితమవుతాయి.

'కూయని పొద్దుటే కొసరి కూసెను కోయిల తుర్యనాదమై' అన్నట్లు ఈ ఋతువులో కోయిల ఎలుగెత్తి కూస్తోంది. ఈ మాసంలోని కోయిల కూత వినటం వల్ల కొన్ని కొన్ని రుగ్మతలు నశిస్తాయని ఆయుర్వేదం చెబుతుంది. భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు ఋతువులలో వసంత ఋతువుని నేనే నంటాడు. సృష్టిలోని స్వరజీవులకు ఆనందాన్నిస్తోంది వసంత ఋతువు. ఈ ఋతువును పూర్వం 'వసంతోత్సవం' అని జరిపేవారు.

పూర్వము కాకతీయ ప్రభువులు, రెడ్డిరాజులు ఈ వసంతోత్సవములను ఎంతో గొప్పగా చేసేవారు. కొండవీడు ప్రభువులైన వారిలో రెడ్డిరాజులలో చివరి తరానికి చెందిన 'కుమారగిరి' ఈ ఉత్సవాలను గొప్పగా జరిపేవాడని ప్రతీతి. పచ్చ కర్పూరం, పునుగు, కస్తూరి, కుంకుమపువ్వు అనేకానేక ఇతర సుగంధ పరిమళ ద్రవ్యాలను ఈ ఉత్సవంనాడు పంచిపెట్టేవారని, అందుకే కుమారగిరికి వసంతభూపాలుడని మరియు కర్పూర వసంతరాయలని ప్రజలు పేరు పెట్టారు.

మహాకవి కళిదాసు, విశ్వనాథ సత్యనారాయణ, దాశరథి, మొదలగు కవులు వసంత శోభను మనోజ్ఞంగా వర్ణించారు.

■■■

### వాడిలో మరొకడు..

కవిత

అక్షరాలు వాడివే..
ఆలోచన్లే అరువు..
వ్యక్తిత్వం అస్తిత్వం
అంతా బానిసత్వమే..
వాడు గోక్కుంటాడు..
చిత్రంగా దురద మాత్రం వాడిది కాదు..
వాడు నడుస్తుంటాడు..
వెన్నెముక వాడిది కాదు..
వాడు నవ్వుతుంటాడు..
వాడి బతుకేందో వాడికే తెలియదు..
తెలియనిదేదీ లేదనే భ్రమ..
తెలియదన్నది తెలుసుకోరనే ధీమా..
చీకటి వాడి నేస్తం..
వెలుగులపైనే వాడి అస్త్రం..
ప్రజాస్వామ్యం పై ప్రవచనాలు
ఓటు వేయడమే నామోషి..
పశ్చాత్తాపం లేని దళారి వాడు..
పక్కలు మోసే కిలాడి వాడు..
సూటిగా చూల్లేని వాడి కళ్ళు..
వాడి ఒళ్ళంతా చీము కారే కుళ్ళు
నలుపెప్పుడూ మలినం కాదు..
మనసులోని చీడ..
ముఖంపై నల్లని నీడ..
వాడు విలువల విక్రేత..
వాడు వలువలు వదిలిన నత్త..
ఆరాటం ఎక్కువే..
పోరాటానికే వాడు దూరం దూరం..
దేశం కాదు వాడికి ముఖ్యం..
దేహాల పైరవీ వాడి వృత్తి..
అంపశయ్యలు పేర్చడం వాడి ప్రవృత్తి..
అసలు వాడొక జగమొండి..
నిజానికి వాడు..
అభినవ శిఖండి..!!

-సంగెవేని రవీంద్ర, ముంబై



# Free Yoga Classes

At
Andhra Mahasabha & Gymkhana

Conducted by

**Sri Ambica Yog Kutir, Thane**

New Batches Started



Contact:
98216 28636 / 98701 06924 / 98927 30164

# విలన్‌గా బాంబే (ఆంధ్ర మహాసభ) రవి



సర్దార్ చిన్నపరెడ్డి, ప్రత్యూష, అయ్యప్పదీక్ష లాంటి దాదాపు 16 చిత్రాలను నిర్మించిన సత్యారెడ్డి ప్రస్తుతం రూపొందిస్తున్న "గ్లామర్" చిత్రం ఇటీవలే పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతుంది. శంకర్ దాదా జిందాబాద్ చిత్రంలో చిరంజీవి సరసన హీరోయిన్‌గా కారిష్మా కొటక్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించడం విశేషం కాగా ఆమెకు ప్రత్యర్థిగా బొంబే రవి విలన్‌గా "గ్లామర్" చిత్రంలో నటిస్తున్నాడు.

ఇంతకీ ఈ బాంబే రవి ఎవరనుకుంటున్నారా ? మన ఆంధ్రమహాసభ జీవిత సభ్యుడు మరియు ప్రముఖ రచయిత పాత్రికేయుడైన రవికూమార్ గండేపూడినే ఈ బొంబే రవి. సిని నిర్మాతగా బొంబాయిలో స్థిరపడిన రవి కుమార్ తెలుగు, తమిళ చిత్ర ప్రమఖులతో అత్యంత సన్నిహితుంగా ఉండడంతో వారికి బొంబే రవిగానే తేలుసు. తెలుగులో విజయవంతమైన "మాతృదేవోభవ" చిత్రాన్ని హిందిలో మనీషా కోయిరాల, ఇర్ఫాన్‌ఖాన్ లతో "తులసి" పేరుతో నిర్మించటం జరిగింది.



హీరో అవ్వాలనే కోరికతో ముంబాయి ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లో సల్మాన్‌ఖాన్, అమీర్‌ఖాన్‌లతో కలసి శిక్షణ పొందిన రవికుమార్ గతంలో కొన్ని చిత్రాల్లో చిన్న పాత్రల్లో నటించటం జరిగింది. ఆ తర్వాత సినిమాలు నిర్మించాలనే ప్రయత్నంలో ఆయన నటనకి దూరంగా వున్నారు. తిరిగి "గ్లామర్" చిత్రంలో మెయిన్ విలన్‌గా త్వరలో ప్రత్యక్షమవుతున్నాడు. విలన్‌గానే కాకుండా మరిన్ని సెలెక్టెడ్ పాత్రలలో తెలుగు, తమిళ, హిందీ చిత్రాల్లో నటించనున్నట్లు రవికుమార్ తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల "దర్పణం" కి తెలిపారు. అంతే కాకుండా అతి త్వరలో నిర్మాత దర్శకుడిగా ప్రముఖ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తితో హిందీ, తెలుగు, తమిళంలో త్రిభాషా చిత్రాన్ని రూపొందిచనున్నాడు. ఈ చిత్రానికి ఛాయగ్రహకుడిగా కబీర్‌లాల్ తో పాటు సంగీతాన్ని రాజేష్ రోషన్ అందిస్తున్నారని రవి కుమార్ తెలిపారు.

అంతేకాక బొంబాయిలో స్థిర పడిన తెలుగు వారిలో సినిమాలో నాటించలనే ఆసక్తి ఉన్నట్లయితే తన చిత్రంలో వారికి అవకాశం కల్పించటానికి సిద్ధంగా వున్నట్లు కూడా చెప్పారు. ఆసక్తిగల వారు ఈ క్రింది అడ్రసుకే తమ ఫోటోలతో పూర్తి వివరాలు పంపవచ్చన రవి కుమార్ చెప్పారు.


**G. Ravi Kumar**, Producer & Director
**R.K. Creations,**
Nikita International, A-201, Dhananjay Apts.,
Veera Desai Road,, Beside Chitralekha Press
Andheri (West), Mumbai - 400 058
Mob.: 98200 64929



మహాసభలో కూచిపూడి నృత్యప్రదర్శనలు అందించిన కుమారి ప్రదర్శితను సన్మానిస్తున్న అధ్యక్షులు డా॥ జి. బాలకిషన్

# మన పండుగలు








చైత్రమాసమున - చెట్లువిగిర్చేను
ఉగాది పండుగ - ఓహో! వచ్చేను
సీతారాముల - శ్రీ కల్యాణము
ఆషాఢమున - అగపడే మబ్బులు
తొలిఏకాదశి - తొలిగావచ్చును
పేలపుపిండిని - మేలుగతింటిమి
శ్రావణమాసము - రాలెను చినుకులు
కృష్ణాష్టమికి - కృష్ణుడు పుట్టెను
ఉట్లుకొట్టుచు - ఊరేగితిమి
భాద్రపదంబున - వాగులు పాటెను
గణపతి చవితికి గణపతి పూజలు
ఉత్సాహముతో - ఉండ్రాల్ తిందుము
ఆశ్వయుజంబున ఆగెను వానలు
దీటుగ దసరా - దీపావళులు
బావకు మాకు - బాగా విందులు
పుష్యమాసమున - పొగమంచులతో
హరిదాసులతో - ఆడుచు పాడుచు
సంక్రాంతి పండుగ - చక్కగ వచ్చెను
చిన్ని పండుగలు - చిట్టిపండుగలు
ఎన్నో ఎన్నో - ఇంకను ఉన్నవి
పండుగలోయ్ మా - పండుగలోయ్



# ఉ గా ది

ఉగాది పండుగ వచ్చింది !
ఊరికి అందం తెచ్చింది !
ఉత్సవాలతో దేవుళ్ళకు !
ఊరేగింపులు సాగాయి!
గుడిలో దేవుని పూజించి !
గురువుల పెద్దల రావించె !
పంచాంగాలను చదివించి !
మంచీ చెడ్డలు విన్నాము !
అక్కలు బావలు ఆనలతో !
చక్కావచ్చారు పండుక్కి !
అమ్మ వేకువ లేచింది !
అందరికీ తలలు కడిగింది !
సరిపడే నగలు ఇచ్చింది !
సరిక్రొత్త బట్టలు పెట్టింది !
కులదేవతలను కొలిచింది !
గొప్పగా పూజలు చేసింది !
ఊటలు నోట్లో ఊరంగా !
ఉగాది పచ్చడి పెట్టింది !
ఊరికి అందం తెచ్చింది !




## ఉరిశిక్ష



**ఖైదీ నం. 1** : ఒరెయ్... రేపు ఉదయం 5 గంటలకు నీకు ఉరిశిక్షటరా...

**ఖైదీ నం. 2** : నేను లేచేది పదిగంటల కెహే!

## లెక్కలోచ్చు




**సుబ్బారావు** - మా వాడికి లెక్కలొచ్చు గాని జి.కే.లో మాత్రం పూర్

**అప్పారావు** - ఎలా చెప్పగలవు ?

**సుబ్బరావు** - 152/2, దాదర్, అని అడ్రసు రాయమంటే, 76 దాదర్, అని రాసిచ్చాడు.




## చేప చమట




**టీచర్** - రమేష్, సముద్రపు నీళ్ళు ఉప్పుగా ఎందుకుంటాయ్

**రమేష్** - చేపల చెమట వల్ల టీచర్....

## చూడలేక పోయాను

రాము - అదేంట్రా... నా స్నేహితుడివి కదా, వాళ్ళు కొడుతుంటే అలా పారిపోయావేం ?

గోపి - స్నేహితుడిని కొడుతుంటే చూడలేక పోయానురా !



## ఏక - తాటి

టీచర్ - రామేష్ ! స్కూలుకి తాడు తెచ్చావేంటి ?

రమేష్ - మీరే కదా సర్... అందరం ఏకతాటిపై నిలబడాలన్నారు.



## సైకిల్ తరువాత బైక్



పోలీస్ - ఎరా.. ఈ సైకిల్ దొంగతనాలు ఎప్పుడు మనేస్తావ్ ?

దొంగ - బైక్ నడపడం వచ్చాక సార్!

# ఉగాది వసంతం

చైత్రమాసి జగత్ బ్రహ్మా ససర్జ ప్రథమ్ అహని!
శుక్లపక్షే సమగ్రంతు తదా సూర్యోదయ్ సతి!!
ప్రవర్తయా మాసతథా కాలస్య గణనాయపి!
గ్రహాన్నాగా స్మృతూన్మాసావ్వత్సర స్వత్సరాధిపన్!!

అనగా నవగ్రహ ప్రపంచములో సూర్యుడు సర్వసృష్టికి తండ్రి, చంద్రుడు తల్లి. ఈ సూర్యచంద్రుల కలయిక సంవత్సరమునకు 12 నెలల్లో 12 పర్యాయములు జరుగును. కాని చైత్రము మొదటినెల కావున, చైత్రమాస ఆరంభ సమయమున సంభవించు కలయికకే ప్రాధాన్యమివ్వబడింద. అనగా ఫాల్గుణ బహుళ అమావాస్య అంతంలో సంభవించు కలయిక అని గ్రహించవలెను. ఈ కలయిక తదనంతరం సంభవించు సూర్యోదయమునకు ప్రాధాన్యత ఇవ్వబడింది.

సృష్ట్యాది యందు సూర్యచంద్రులిద్దరూ కలిసియుండగా అప్పుడే సూర్యోదయమయ్యెను. వీరిద్దరూ ప్రకృతి పురుషులు కావుననే ప్రపంచ సృష్టికి బ్రహ్మకు సమయం చిక్కింది.

సంవత్సరమానము ననుసరించి 30 రోజులు ఒక నెల, 2 నెలలు ఒక ఋతువు, 6 ఋతువులు ఒక సంవత్సరం.

ఈ విధముగా ఋతువులు, మాసములు, రోజులు మొదలగు కాలగణన అంతయూ దీనియందు కలదు. వివిధ పూరాణాలు, వేదాలు, చారిత్రకతల ఆధారంగా ఉగాది.... సుమారు మూడు శతాబ్దాల క్రిందట మహా పండితుడగు కమలాకరభట్టు 'నిర్ణయ సింధు' అన్న ఉద్గ్రంథమును సంస్కృతములో వ్రాసెను. అది మూడు పరచ్ఛేదములు. దానియందు ఉగాది ప్రస్తావన కలదు. వరాహ మిహిరుడు కూడా ఈ పండుగ ప్రాధాన్యతను వివరించెను. యజుర్వేదంలో ఉగాది పండుగపై ఎన్నో ఆధారాలు కలవు. వేద కాలంలో ధనిష్ట మాసంలో సంవత్సరాది ఉండేది. రామాయణకాలంలో శిశిర ఋతువులో క్రొత్త సంవత్సరం ప్రారంభ మయ్యేది. అమరసింహుని 'అమరకోశంలో' హేమంత ఋతువు ప్రథమ ఋతువుగా పేర్కొనబడింది. "శతపదబ్రాహ్మణం" ప్రకారం వేదకాలంలో మూడు ఋతువులే ఉండేవట. ధర్మరాజు ఉగాదినాడే పట్టాభిషిక్తుడైనట్లు మహాభారతం ద్వారా తెలుస్తుంది. ఉజ్జయినిని రాజధానిగా చేసుకొని పాలించిన విక్రమాదిత్యుడు శత్రుమూకల తరిమికొట్టినప్పుడు ఆ విజయగాథకు చిహ్నంగ "శాలివాహన శకం" చైత్రశుద్ధ పాడ్యమినుండే ఆరంభమైనట్లు ఆధారం కలదు.

ప్రభవాది తెలుగు సంవత్సరాలు ఓ విశ్లేషణ... సృష్టి 'ప్రభవ' అని పేరు పెట్టారు. అట్లానే బ్రహ్మకల్పం అంతమయి ఈ యావత్ సృష్టి ప్రళయంలో నాశనమయ్యే చివరి సంవత్సరం పేరు 'క్షయ' అని పిలువబడటం గమనించతగినది. క్షయ అంటే నశించునది అని అర్థం.

ఉగాది విశ్లేషణ... ఉగాది అనే తెలుగు మాట 'యుగాది' అనే సంస్కృత పదము యొక్క ఉచ్ఛారణభేదం వల్ల ఏర్పడ్డ వికృతి. యుగము అనే పదానికి జంట, భాగం గ్రహ విభాగం అని అర్థం. నూతన రాతులలో కలిసే కాలమునకు 'యుగం' అని విశేషార్థం. 'యుగ' శబ్దమునకు 'ఉగము' వికృత రూపము 'యుగం' నుండి 'ఉగాది' జనించాయి.

ఉగాదినాడు బ్రాహ్మీ ముహూర్తంలోనే నిద్రలేచి, అభ్యంగన స్నానం చేసి, వేపపూవు పచ్చడిని సేవించి, పంచాంగాన్ని విని, పురోహితులను గౌరవించుట ముఖ్య ఆచరణలు.

పంచాంగ శ్రవణవిశ్లేషణ... తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అను ఐదు విభాగాలతో కూడినదే పంచాంగం. దీనిలో గ్రహణాలు ఎప్పుడు వస్తాయి, ఎంతసేపు ఉంటాయి, సూర్యోదయ, సూర్యాస్తమయ సమయములు, మాసములు, ఋతువులు, వర్జ్యం, మౌఢ్యారంభ ముగింపులు, దుర్ముహూర్తములో కత్తెరలు, పుష్కరములు, జ్యోతిష్యం, పండుగలు, శుభముహూర్తములు మొదలగు శాస్త్రీయ అంశములు ఉంటాయి. వీటిలో కాలమానములో ఘడియలు, రోజులను గూర్చి విపులీకరించటం ద్వారా సమయము తెలుస్తోంది. ప్రాచీన కాలంలో వీటి ఆధారంగానే కాలమానాన్ని తెలుసుకొనేవారు.

కాలం... ఓ విశ్లేషణ... అనేక చిన్న నదులు కలసి ఓ గొప్ప నదిగా ఏర్పడి ఆ నది ఎల్లప్పుడూ ఎడతెగక పారుచుండెడి ప్రవాహము కలదై నాశనము లేనిది అగుచూ (గంగా, కృష్ణా, గోదావరి నదుల వలే) మహానదిగా ఎటులగుచున్నదో ఆ విధముగానే క్షణ, ముహూర్తాది రూపమైన చిన్న కాలములోదిన పక్షాది రూపమైన మహాకాలములు ఏవి కలవో అవి అన్నియూ కలసి సంవత్సరమును ఆశ్రయించి మహాకాలముగా ఏర్పడుచున్నవి. అంటే క్షణాలు వివిధ రూపాంతరాలుగా ఏర్పడుతున్నాయి. ఈ సంవత్సరగణనం ప్రభవ, విభవ మొదలైన వాటితో ప్రారంభం అవుతోంది. ప్రభవ అంటే నదీ మూలము. పుట్టుక, జన్మము, (మూరాని) అర్థాలు. ఈ గణన మనిషి యొక్క ఆయు పరిమాణానికి సరిపోతుంది. మనిషి పుట్టుక ప్రభవతో లెక్కించబడుతోంది. ఆ తర్వాత విభవ రెండవ సంవత్సరం ఇది.

ఆరు రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవించటం మానవ సుఖ దు ఖాలు, లాభనష్టాల సమ్మేళనంగా భావించబడు తోంది. సుఖదు ఖాలను సమానంగా స్వీకరించాలని ఈ వివిధ రుచుల సమ్మిశ్రిత పచ్చడి బోధిస్తుంది. ఉగాదినాడు స్వీకరించే బెల్లం పానకం శరీరంలోని వేడిని తగ్గించి చల్లదనాన్ని కలుగచేస్తోంది. ఉగాది పచ్చడి ఆకలిని కలిగిస్తూ కలేయపు వ్యాధులు రాకుండా వ్యాధులను నశింపచేస్తోంది. కాల్షియం ఎముకలకు బలాన్నిస్తుంది. పైత్యాన్ని తగ్గించి గొంతు వ్యాధులు రాకుండా మామిడి ముక్కలు ఉపయోగపడతాయి. జఠర రసాన్ని స్రవింపచేసి ఆకలిని పెంచుతోందని ఆయుర్వేదం చెబుతుంది. చర్మవ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక శక్తిని పెంచుతోంది. ఎండాకాలంలో వచ్చే తట్టు, గజ్జి, తామర, అమ్మవారు వంటివి రాకుండా కాపాడుతోంది.

# శ్రీరామ నవమి వ్రతము



చైత్రమాస, శుక్లపక్షం, నవమీ తిథి, పునర్వసు నక్షత్రం, కర్కాట కలగ్నంలో శ్రీరామ చంద్రమూర్తి దశరథ మహారాజు పట్టపురాణి కౌసల్యా దేవికి కుమారుడుగా జన్మించాడు.

రాక్షసులను చంపడం కోసం, ధర్మమును కాపాడడం కోసం ధర్మమే మూర్తిగా అవతరించిన పరిపూర్ణ అవతారం శ్రీరామచంద్ర మూర్తిది.

రాముడి పేరు తెలియనివారుండరు. పండితులూ, పామరులూ అందరూ అందరి నోటా 'రామా' సుపరిచితమైన పేరు. 'పది కొంపలు లేని పల్లెనైన రామమందిర మొందు వెలయుగాక' అన్నమాట అక్షరాల నిజం. అనురాగానికి ఆకారం, మమకారానికి సాకారం రాముడు. జనంలో, జన జీవితంలో అంతగా మమేకమైన రాముని ప్రీతికై, రాముని పేర చేసేది 'రామ నవమీ వ్రతం'. ఈ వ్రత విధానంతో రాముని పుట్టినరోజు పండగను చేసు కోవాలనుకోవడం, చేసుకోగలగడం జన్మాంతర పుణ్య విశేషం.

శ్రీరామనవమి నాడుదయయే లేచి కాలకృత్యములు తీర్చుకొని శుచులై, సంధ్యాదికాలు పూర్తి చేసుకొని

**నవమ్యాం అంగభూతేన ఏకభుక్తేన రాఘవ**
**ఇక్ష్వాకు వంశ తిలక ప్రీతోభవ భవప్రియ!!**

'నవమీ వ్రతమునకు అంగముగా ఈనాడు ఏకభుక్తము చేసెదను. శ్రీరామచంద్రా ఇక్ష్వాకు కులతిలక, శివునికి ప్రియమైన వాడా, నాయందు దయయుంచుము' అంటూ ప్రార్థించాలి.

రామ జయంతీ వ్రతంలో ముఖ్యమైనది ప్రతిమా దానం. శ్రీరామచంద్రమూర్తి ప్రతిమను మన శక్తికొద్దీ చేయించి.

**ఇమాం స్వర్ణమయీం రామప్రతిమాం త్వాం ప్రయత్నత**
**శ్రీరామప్రీతమే దాస్యే రామభక్తాయ ధీమతే !!**

ఓ రామచంద్రా, బంగారు ప్రతిమ రూపంలో వున్న స్వామీ, నీ ప్రీతి కొరకు నీ ప్రతిమను నీ భక్తునకు దానమిస్తున్నాను. దయయుంచి నీ దాస్యాన్ని నాకనుగ్రహించు తండ్రీ, అంటూ ప్రార్థించి శ్రీరామభక్తుడైన మంచి బ్రాహ్మణునకు యథావిధిగా దానం చేయడం ఈ వ్రతంలో ముఖ్యవిధి.

శ్రీరామచంద్రుని యథావిధిగా ప్రతిష్ఠ చేసి, షోడశోపచారాలు చేయాలి. ఈ ఉపచారాలను విధితో చేయడం పెద్దలు చెప్పిన సాంప్రదాయం. ఈనాడు శ్రీరాముని కన్నతల్లి కౌసల్యా దేవిని పూజించడం ఆచారం.

**రామస్య జననీచాసి రామత్మకమిదం జగత్**
**అతస్త్వాం పూజయిష్యామి లోకమాతర్నమోస్తుతే!!**

జగత్తంతా రాముని స్వరూపమే. అట్టి రామునిగన్న ఓ లోక జననీ నీకు నమస్కారము అంటూ కౌసల్యను పూజించి, అలాగే రాముని తండ్రి దశరథుని పూజించాలి.

ఆ తరువాత యథావిధిగా రాముని పూజించి ప్రతిమాదానం చేయడం ఆచారం. యథావిధిగా, యథాశక్తితో బ్రాహ్మణ భోజనాలు, వస్త్రదానాలూ, తాంబూలాలూ దక్షిణలు రాముని ప్రీతిగా చేయాలి.

వీటికన్నిటికీ భక్తి ముఖ్యం. అనన్యమైన చిత్తవృత్తి ముఖ్యం. త్రికరణశుద్ధితో రామ రామ అన్నా చాలు, రాముడు ఆలకిస్తాడు, దయ తలుస్తాడు, కాపాడుకుంటాడు తన బిడ్డలను.

కొబ్బరిముక్కలతో కలిపిన వడపప్పు, పానకం ఇవే చాలు రామచంద్రునికి !

**శ్రీరామరామరామేతి రమే రామే మనోరమే**
**సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే !!**

## శ్రీరామాష్టకమ్

సుగ్రీవమిత్రం పరమం పవిత్రం, సీతాకళత్రం నవమేఘగాత్రమ్,
కారుణ్య పాత్రం శతపత్రనేత్రం, శ్రీరామచంద్రం సతతం నమామి,
సంసారసారం నిగమప్రచారం, ధర్మావతారం హృతభూమి భారమ్,
సదావికారం సుఖసింధసారం, శ్రీరామచంద్రం సతతం నమామి,
లక్ష్మీనివాసం జగతాం నివాసం, లంకావినాశనం భువనప్రకాశమ్,
భూదేవవాసం శరదిందు హాసం, శ్రీరామచంద్రం సతతం నమామి,
మందారమాలం వచనేరసాలం, గుణైర్విశాలం హతసప్తపతాలమ్,
క్రవ్యాదకాలం సురలోకపాలం, శ్రీరామచంద్రం సతతం నమామి,
వేదాంతగానం సకలైస్సమానం, హృతారిమానం త్రిదశప్రధానమ్,
గజేంద్రయానం విగతావసానం, శ్రీరామచంద్రం సతతం నమామి,
శ్యామాభిరామం నయనాభిరామం, గుణాభిరామం వచనాభిరామమ్
విశ్వప్రణామం కృతభక్తకామం, శ్రీరామచంద్రం సతతం నమామి,
లీలాశరీరం రణరంగధీరం, విశ్వైకసారం రఘువంశహారమ్,
గంభీరనాదం జితసర్వనాదం, శ్రీరామచంద్రం సతతం నమామి,
ఖలేకృతాంతం స్వజనే వినీతం, సామోపగీతం మనసా ప్రతీతమ్,
రాగేణగీతం వచనాదతీతం, శ్రీరామచంద్రం సతతం నమామి,
శ్రీరామచంద్రస్య వరాష్టకం త్వాం, మయేరితం దేవి! మనోవిశుద్ధయే,
పఠంతి శృణ్వంతి గృణంతి భక్త్యా, తేస్వీయకామాన్ ప్రలభన్తి నిత్యమ్.

## తెలంగాణా

ఇది తెలంగాణం
తెలుగింటి మధుర గానం
ఇది తెలంగాణం
సాహిత్య సౌరభాలు గుభాళించిన నేల
కాళోజీ కవితలు పల్లవించిన వేళ
దాశరథి, సినారెలు అలరించిన హేళ
గద్దరు గాత్రయుద్ధముతో దద్దరిల్లెను చాలా
ఆంగ్లేయుల అశ్రద్ధ కొంత
నైజాము నిర్లక్ష్యం మరికొంత
ప్రజల అమాయకత కావలసినంత
వెరసి విస్తరించెను పేదరికం బోలెడంత
కట్టుబొట్టులో దీటు
కనికట్టులేని చోటు
మాటలోనే 'జర్ర' యాస
కానరాదు మోసపు ధ్యాస
తలపై భాగ్యనగరమునెడు శిరస్త్రాణం
మొలపై తొమ్మిదిచిరుగుల అంగవస్త్రం
అన్నల గన్నులు, ఖాకీల తన్నులు
వంగిన వెన్నులు చెమరిన కన్నులు
ఇది తెలంగాణం
(అంతర్జాతీయ మహిళాదినోత్సవ సందర్భంగా...)

## డియర్ మెంబర్స్

"దర్పణం" పట్ల మీ అభిమానాన్ని, కవితలు, కథల పట్ల మీ అభిప్రాయాలను మాకు తరచుగా ఉత్తరాలు, లేదా ఎస్ఎమ్ఎస్ ద్వార తెలియజేస్తూ మీ ఉత్తమాభిరుచిని వ్యక్తం చేస్తున్న విధానం మా కెంతో ఆనందం కలిగిస్తోంది. మీ అభిప్రాయాలకు ప్రతిబింబంలా "దర్పణం" తీర్చిదిద్దుతామని హామి ఇస్తున్నాము. దర్పణం గురించి మీ అభిప్రాయాలు రాయండి.

ప్రధాన సంపాదకులు

## మంచి మాటలు



జీవితంలో విజయం సాధించా లను కుంటే మెట్లవైపు చూస్తు ఉండకుండా ఆ మెట్లు ఎక్కుతూ పొండి

- మహాత్మ గాంధీ



ఆవేశాన్ని తగ్గించుకొని, ఊహాలోకంలో విహారించడం మానివేసిన వ్యక్తి తప్పనిసరిగా ప్రతి విషయంలోను విజయం సాధించ గలుగుతాడు.

- స్వామి వివేకానంద


శ్రీ వికృతినామ ఉగాది శుభాకాంక్షలు



LAXMAN S. TALLA

మా వద్ద పెళ్లి శుభలేఖలు, బిల్లు బుక్స్, కరపత్రములు, విజిటింగ్ కార్డ్స్, ప్లెక్సీ బ్యానర్స్, మల్టీకలర్ డిజిటల్ ప్రింటింగ్ తెలుగు, మరాఠి, హిందీ మరియు ఇంగ్లీష్ భాషలో ప్రింటింగ్ చేయబడును.

PRINTING OF : WEDDING CARDS, VISITING CARDS, BILL BOOKS, SOUVENIRS, HANDBILLS, CALENDERS, BROCHURES, TELUGU NOVELS, DIGITAL BANNERS

SAITECH GRAPHICS
SCREEN PRINTING
OFFSET PRINTING
STAMP MAKING & D.T.P.

Advt.

OPP, 110 B.D.D.CHAWL, WORLI, MUMBAI -13.
MOBILE : 9321924255 / 9029394255

# ఉగాది శుభాకాంక్షలు



सूलम बाबुराव caption below photo: 

## शिव सेना

**बाबू सूलम**

आंध्रप्रदेश राज्य सहसंपर्क प्रमुख
उपाध्यक्ष : बेस्ट कामगार सेना
अध्यक्ष : मुंबई तेलुगु सेना

సూలం బాబురావు

**Mob. : 93200 03976**

Advt.

# SAI PRINTERS

## साई प्रिंटर्स సాయి ప్రింటర్స్

Opp. 108 B.D.D. Chawl, S.S. Amrutwar Marg, Worli, Mumbai - 400 013.

మా వద్ద శుభలేఖలు, విజిటింగ్ కార్డులు, బిల్లు బుక్కులు, కరపత్రములు, డిజిటల్ బ్యానర్లు
తెలుగు, ENGLISH, हिंदी, मराठी లో ప్రింట్ చేయబడును.

**DTP DESIGNING, OFFSET PRINTING, SCREEN PRINTING**

PRINTING OF : WEDDING CARDS, VISITING CARDS, BILL BOOKS, SOUVENIRS, HANDBILLS, CALENDERS, BROCHURES, TELUGU NOVELS, DIGITAL BANNERS

**PHONE : 9323420260**


E-mail : nareshtalla@hotmail.com




Prop. : TALLA NARESH



# WISH YOU HAPPY GUDI PADWA
&
# SHRI RAM NAVAMI





Rameysh Bhumaiah Chatla

LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

Contact Now :
**Rameysh Bhumaiah Chatla**
**Santosh Bhumaiah Chatla**

**305, Laxminarayana C.H.S., Sayani Road, Prabhadevi, Mumbai - 400 025.**
**Mob. : 9967132211, Res. : 24229827**

# ADMISSION NOTICE FOR STD: X (SSC)

## Admission closed for vacation classes

## Now Admissions available for Regular Batch

**for Std. X (S.S.C) XII Science & Commerce**

Completing Successful 25years of teaching experience in the field of Education

**Join for**
**MHT-CET Crash Course**
**Batches starting from**
**15th March, 2010**

S.V. CLASSES SILVER JUBILEE 25

Advt.

Symbol Of Quality Education

# S.V. CLASSES
*(The Scholar's Classes)*

**Shop No.:2, Opp. B.D.D. Chawl No.110, Worli, Mumbai - 400013.**
**Phones : 24962847, 69539827. Mobiles : 9987578096, 9869079306, 9322850596.**

# WISH YOU A HAPPY UGADI

# నీవు ఆనందంగా ఉంటే అంతా ఆనందమే

> ఏవైతే మీకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను, ఉల్లాసాన్ని ఇస్తాయో వాటికి ఖర్చు చేయండి. కొంత సమాజ శ్రేయస్సుకు




జీవితంలో ధనం ఉంటేనే ఆనందంగా ఉండగలరు అనుకుంటే పొరబాటే. నిజమైన ఆనందం డబ్బు, ఆస్తులతో వచ్చేది కాదు. ఏ క్షణంలో ఆ క్షణం ఉంటూ ఆలోచనలు ఉండవో అప్పుడే ఆనందంగా ఉండగలరు. అది ధ్యానంతోనే సాధ్యపడుతుంది. నిజంగా డబ్బే ఆనందాన్ని ఇస్తే డబ్బున్నవాళ్ళంతా ఆనందంగా ఉండాలి కదా! మరి ఎక్కడా అలా లేదే! ఎక్కువ డబ్బు ఉండడం వల్ల వ్యసనాలకు, దురలవాట్లకు, డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారు. కుటుంబ వ్యవహారాలు, భార్యాభర్తల సంబంధాలు దెబ్బతింటున్నాయి. డబ్బు దేనికీ గ్యారంటీ ఇవ్వలేదు. అన్నం ఇవ్వగలదేమో గాని ఆకలిని ఇవ్వలేదు, ఇంటిని ఇవ్వగలదేమో గాని గృహాన్ని ఇవ్వలేదు, మందులను ఇవ్వగలదేమో గాని ఆరోగ్యాన్ని ఇవ్వలేదు, మంచాన్ని ఇవ్వగలదేమో గాని నిద్రనివ్వలేదు, బంగారం ఇవ్వగలదేమో గాని అందం ఇవ్వలేదు, డబ్బు లేని వాళ్లకు బాధలు లేవా అంటే ఉంటాయి. కూతురికి పెళ్ళి చెయ్యాలనో, ఒక పూటే తింటున్నాననో, ఒక జత బట్టలు మాత్రమే ఉన్నాయనో చిన్న చిన్న సమస్యలే ఉంటాయి. నీ లోపల దు:ఖంగా ఉంటే బయటంతా దు ఖమే కనిపిస్తుంది. లోపల ఆనందంగా ఉంటే బయటంతా ఆనందమే కనిపిస్తుంది మొదట్లో కడుపునిండి హాయిగా ఉంటే చాలు అనుకుని డబ్బు సంపాదించడం మొదలుపెట్టావు. ఇప్పుడు కడుపు నిండి అనుకున్న దానికి పదింతలు సంపాదించిన తర్వాత కూడా డబ్బు వెనక పరిగెట్టడం ఎందుకు? ఆనందమే మన సహజగుణం. అలా అని డబ్బు నెగెటివ్ కాదు. డబ్బు అవసరాలకు వాడుకునే మాధ్యమమే తప్ప, డబ్బు సంపాదించడమే జీవిత ధ్యేయం కాకూడదు. వ్యాపారం, ఉద్యోగం ఇవన్నీ మన జీవనోపాధికి మాత్రమే. ఇవన్నీ జీవితంలో చాలా చిన్న భాగం మాత్రమే. కాని ఇవే జీవితమన్నట్లు, మొత్తం జీవితాన్నే వీటికొరకు వృధా చేసుకోవడం ఎంతవరకు సమంజసం? చివరకు నీతో రాని వాటి గురించి ప్రయాసపడడం కంటే, నీతో వచ్చే నీ మైండ్‌ను, దానిలో సంస్కారాలను, వాసనలను శుద్ధి చేసుకోవడానికి ప్రయత్నించడం ఉత్తమం. ఏవైతే మీకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను, ఉల్లాసాన్ని ఇస్తాయో వాటికి ఖర్చు చేయండి. కొంత సమాజ శ్రేయస్సుకు వినియోగించండి. ఎక్కువ సమయాన్ని ధ్యానానికి కేటాయించండి. డబ్బుకూ ఆనందానికి ఎక్కడా సంబంధం లేదు.


## SHREE GANESH ENTERPRISES

**Real Estate Consultant**

**Dealing in : Sale, Purchase, Rental & Personal Loan**



Kishan G. Vasala

**Contact : 9322676343**
**Resi. : 64169134**

ఆఫీసులు, ఫ్లాట్స్, బంగళాలు అద్దెకు గాని
కొనుక్కోలుకు గాని అమ్మకానికి గాని ...
ఇటు వాషి నుండి పన్వేల్ వరకు..
అటు డోంబివలి వరకు
మమ్మల్ని సంప్రదించండి



Advt.

**Office : Shop No.21, Chandresh Niketan, Lodha Heaven Nilje, Dombivali (E)**

**Resi. : Plot 12/0/5, Baiganwadi, Govandi, Mumbai - 43.**

# మహిళా దర్పణం

## ఉగాది పచ్చడి



**కావాల్సినవి :** తగినన్ని మామిడి ముక్కలు, వేప పువ్వు - 2 టీ స్పూన్స్, కొత్త చింతపండు - 100 గ్రాములు, బెల్లం - 30 గ్రాములు, కారం - ఒక టీ స్పూను, ఉప్పు - తగినంత, 2 - అరటిపండు ముక్కలు.

**తయారు చేసే విధానం :** ముందుగా కొత్త చింతపండుని ఓ గ్లాసు నీళ్లలో వేసి నానబెట్టాలి. ఆ తర్వాత చింతపండు పులుసు పిండి ఓ గిన్నెలో వేయాలి. ఈ పులుసులో సన్నగా తరిగిన మామిడి ముక్కలు, వేప పువ్వు, కారం, ఉప్పు కలపాలి.

ఆ తర్వాత దానికి బెల్లం, అరటి పండు ముక్కలు కలిపితే ఉగాది పచ్చడి రెడీ. (మరి మీరు ఉగాదికి సిద్ధం కండి)

## పోషకాల పులిహోర

**కావలసిన పదార్థాలు :** బియ్యం - రెండు కప్పులు, క్యారెట్, క్యాప్సికం, క్యాలీఫ్లవర్ ముక్కలు - కప్పు చొప్పున, పచ్చిమిర్చి - నాలుగు, నిమ్మకాయలు - రెండు, అల్లం - చిన్న ముక్క, కొత్తిమిర - కట్ట, కరివేపాకు - రెండు రెమ్మలు, ఎండు మిర్చి - నాలుగు, ఆవాలు - చెంచా, ఉప్పు, ఇంగువ - పావుచెంచా, నూనె - తగినంత



**పొడికోసం :** ఆవాలు - రెండు టేబుల్ స్పూన్లు, ధనియాలు, జీలకర్ర, శెనగపప్పు - టెబుల్ స్పూన్ చొప్పున, మెంతులు - అరచెంచా, ఎండుమిర్చి - నాలుగు, బెల్లం - టేబుల్ స్పూన్. బాణలిలో కొంచెం నూనె వేసి ఈ మిశ్రమాలన్నింటినీ వేయించి పొడి చేసుకోవాలి.

**తయారీ :** ముందుగా అన్నాన్ని పొడిపొడిగా వండి పెట్టుకోవాలి. ఒక పాత్రలో కూరగాయ ముక్కలు తీసుకొని కొంచెం ఉప్పు తగినంత నీరు చేర్చి ఉడికించుకోవాలి. బాణలిలో నూనె వేడిచేసి ఆవాలు, ఎండుమిర్చి వేయాలి. తరువాత ఉడికించిన కూరగాయ ముక్కలు, పసుపు, ఇంగువ, ఉప్పు చేర్చి బాగా కలపాలి. ముక్కలు బాగా వేగాక తయారు చేసి పెట్టుకొన్న పులిహోర పొడి, నిమ్మకాయ రసం చేర్చి పాత్రను కిందకు దించాలి. ఇందులో కొత్తిమీర, అన్నం వేసి కలిపితే సరి, నోరూరించే కూరగాయల పులిహోర తయారవుతుంది.


## దర్పణం లో ప్రకటన రేట్లు

| | | | |
|---|---|---|---|
| బ్యాక్ కవర్ (ఫుల్ పేజి కలర్) | రూ॥ 3,000/- | బ్యాక్ కవర్ (ఇన్ సైడ్ కలర్) | రూ॥ 2,000/- |
| ఇన్‌సైడ్ కవర్ పేజి కలర్ | రూ॥ 2,000/- | బ్లాక్ & వైట్ ఫుల్ పేజి | రూ॥ 1,000/- |
| బ్లాక్ & వైట్ హాఫ్ పేజి | రూ॥ 600/- | బ్లాక్ & వైట్ పావు పేజి | రూ॥ 350/- |

- **ప్రకటన సంబంధిత వివరాలు మాకు ప్రతి నెల 20వ తేది లోపు చేరాలి.**
- **చెక్కులు/డ్రాఫ్టులు 'The Bombay Andhra Mahasabha & Gymkhana' పేరుమీద తీయాలి.**
- **సభ్యుల ప్రకటనలకు 10%(Discount) రిబేటు ఇవ్వబడును**

మూడు నెలలకై, ఆరునెలలకై, సంవత్సరానికై ఒకే సారి ఆర్డర్ ఇచ్చు వారికి ధరలలో రాయితీలు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి.
ఫోన్ నం. 24144377/88.

పద్మశాలి భూషణ్.. యెల్డి సుదర్శన్ గారి...

# 'యెల్డి రత్నాలు' పుస్తకావిష్కరణ



అఖిల భారత పద్మశాలి సంఘం (సాహిత్య విభాగం) ఆధ్వర్యంలో సాహిత్య విభాగం చైర్మన్, ముంబయికి చెందిన యెల్డి సుదర్శన్ పద్మశాలి రచించిన కవితల సంపుటి 'యెల్డి రత్నాలు' పుస్తకావిష్కరణ సభ సోమవారం రాత్రి దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సినారె మాట్లాడుతూ అలంకారాల అందం కన్నా... చిరునవ్వుల అందం చాలన్నా... అంటూ అంత సౌందర్యాన్ని గురించి చెప్పిన తీరు ఆకట్టుకుందన్నారు. సుదర్శన్ వజ్రం నుంచి తన రచనల్ని మొదలుపెట్టాడని, ప్రస్తుతం రత్నాలు తీసుకొచ్చాడన్నారు. నవరత్నాలు పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అందరికీ అర్థమయ్యే రీతిలో కవితల్ని ఆవిష్కరించడంలో సఫలీకృతుడయ్యాడని అన్నారు. ప్రముఖ సమరయోధులు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ కృతిని స్వీకరించారు. సభకు డా॥ వడ్డేపల్లి కృష్ణ పద్మశాలి అధ్యక్షులుగా వ్యవహరించారు. సభలో ఆచార్య రవ్వా శ్రీహరి, డా.జె.బాపురెడ్డి, రావూరి భరద్వాజ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్, డా. బొల్లి లక్ష్మీనారాయణ పద్మశాలి, ఆచార్య మసన చెన్నప్ప పద్మశాలి, డా. తిరునగరి, ఆచార్య శరత్‌జ్యోత్స్నరాణి, డా. బి సరోజన పద్మశాలి పాల్గొన్నారు.




# ABHINAYA INSTITUTE OF DANCE (REGD.)



Guru Shri. Mohan & Guru Smt. Radha Mohan
Directors



## BHARATNATYAM DANCE CLASSES

**Good opportunity**
To learn dance for the people above the age of 40 years.
Special batches will be conducted for them


Tel.: 022 - 28347460 / 20331768. Mob.: 9323238870 / 9757124466

Advt.

**Venue Branches**

**Dadar (E) : The Bombay Andhra Mahasabha & Gymkhana, Dadar (East)**

**Andheri (E) : Green field society, A 3/16, 1st Floor, J.V. Link Road, Andheri (E), Mumbai - 400 093**


ఉగాది
శుభాకాంక్షలు
A.V. Nageswara Rao
PRO - Shriram Chits (M) Ltd.
Vice President (Cultural) -
The Bombay Andhra Mahasabha & Gymkhana
Mob.: 98334 34572 / 98925 92722
మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!
శ్రీరామ్ చిట్స్
శ్రీరామ్ చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్,
418-419, బెజ్జోలా కాంప్లెక్స్ సుమన్ నగర్ ఎదురుగా,
సియోన్-ట్రాంబే రోడ్, చెంబూర్ ఈస్ట్, ముంబయి-71.
ఫోన్ : 2522 5470 / 2522 5378
Shriram Chits
Wise Investments Wise Borrowing
Shriram Chits (Maharashtra) Ltd.,
418-419, Bezzola Complex, Opp. Suman Nagar,
Sion-Trombay Road, Chembur (E), Mumbai - 400 071
Tel.: 42680800 - 99Fax: 42680822
Advt.

## సభ్యులకు మనవి

- మీ చిరునామా గానీ, ఫోన్ నెంబర్ గానీ మారితే రాసి పంపండి.
- కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న కథలు ఇట్లాంటివి రాసి పంపండి.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యాలాంటిరంగాల్లో ఏదేని అవార్డు రివార్డు పొందినట్లయితే మాకు తెలుపండి.. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమని హామీ పత్రం జతచేయండి. ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. ఉత్తర ప్రత్యుత్తరాలకు, వాద వివాదాలకు తావు లేదు.
- పెండ్లి రోజులు, పుట్టిన రోజుల వివరాలు తెలుపండి.

# శఠగోపం అంటే



చాలామంది గుడికి వెళ్లి దేవుడి దర్శనం చేసుకుని వచ్చేస్తుంటారు. తీర్థానికి కాని, శఠగోపానికి కాని ప్రాధాన్యం ఇవ్వరు. ఈ శఠగోపం అంటే ఏమిటో, దీనిని గుడికి వెళ్లినపుడు తప్పనిసరిగా ఎందుకు తీసుకోవాలో ఈ రోజు తెలుసుకుందాం.

దేవాలయంలో దర్శనం అయ్యాక తీర్థం, శఠగోపం తప్పక తీసుకోవాలి, చాలామంది దేవుడ్ని దర్శనం చేసుకున్నాక వచ్చిన పనైపోయిందని చక చకా వెళ్లి ఏదో ఏకాంత నిర్మల ప్రదేశం చూసుకొని కూర్చుంటారు. కొద్దిమంది మాత్రమే ఆగి, శఠగోపం పెట్టించుకుంటారు.

శఠగోపం అంటే అత్యంత రహస్యం. అది పెట్టే పూజారికి కూడా విన్పించనంతగా కోరికను తలుచుకోవాలి.

అంటే మీ కోరికే శఠగోపం. మానవునికి శత్రువులైన కామమూ, క్రోధమూ, లోభమూ, మోహమూ, మదమూ, మాత్సర్యముల వంటి వాటికి ఇకనుండి దూరముగా ఉంటామని తలుస్తూ తలవంచి తీసుకోవటము మరో అర్థం. సహజంగా చిల్లర లేకపోవటం వల్ల శఠగోపంను ఒక్కోసారి వదిలేస్తుంటాం. ప్రక్కగా వచ్చేస్తాం. అలా చెయ్యకూడదు.

పూజారి చేత శఠగోపం పెట్టించుకొని, మనసులోని కోరికను స్మరించికోవాలి. ఈ శఠగోపంను రాగి, కంచు, వెండిలతో తయారుచేస్తారు. పైన విష్ణుపాదాలుంటాయి. ఈ శఠగోపమును తలమీద ఉంచినపుడు శరీరంలో ఉన్న విద్యుత్, దాని సహజత్వం ప్రకారం శరీరానికి లోహం తగిలినపుడు విద్యుదావేశం జరిగి మనలోని అధిక విద్యుత్ బైటికెళుతుంది. తద్వారా శరీరంలో ఆందోళనా, ఆవేశమూ తగ్గుతాయి.

# మా అవ్వ

సాహితీ దర్పణం

కవిత

ఏ పాఠ్యపుస్తకాన్ని తిరగేసినా
ఏ సిలబస్‌ను తీసుకున్నా
గతము నుంచి వాళ్లు రాసిన
చరిత్రలే వాళ్లు చెప్పిన పాఠాలే
నాకు తెలియకుండానే నా లోలోకి
వాళ్ల భాషనంతా నర నరాల్లోకి
జీర్ణింప చేసి నా యాసను
నా పాటను నాకు గాకుండా చేసింద్రు
భాష యాస మరిచి తల్లి తెలంగాణా
ముందు అవిటి వాణ్ణిగా మార్చింద్రు

పల్లె తల్లి మాట్లాడుతున్నపుడల్లా
ప్రాణమంతా అవిసిపోతుంది
ఇంటి ముందు పెరట్లోని కోడి కూసి నపుడల్లా
కనపడని యాస కోసం వెతుక్కుంటా...
వాళ్ళకి నౌకర్లు మనకు చాకిర్లు
బతుకులిచ్చి
బలిపశువుల్ని చేసింద్రు
రాజకీయ ముసుగు దొరల రాజ్యమైంది
బుక్కెడు బువ్వ దొరకని
కరువు కాలమొచ్చింది.

తలాపుకు సముద్రం పెట్టుకుని
తల్లిడిల్లుతున్నా
మననీళ్ళు మనక్కాకుండా చేసిన
పగటి గొంగలు

అవ్వ చనుబాలు తాగి అంబాడినోన్ని
అయ్య చెయ్యిపట్టి
ఈ మట్టిమీద నడ్సినోన్ని
తెలంగాణ తల్లి పల్లెను ఎట్లా మరుస్తా?!

అడెపు లక్ష్మణ్

## మీకు తెలుసా!



జీవిత కాలంలో మనిషి గుండె సగటున 300 కోట్ల సార్లు కొట్టు కుంటుంది.

మన నాలుకపై 9 వేల రుచి గ్రంధులు ఉంటాయి.





మన తలలో సుమారు లక్ష వెంట్రుకలు ఉంటాయి.



# యుగానికి ఒక్కడు

## వన్డేల్లో తొలి డబుల్ సెంచరీ సాధించిన బ్యాట్స్‌మన్‌గా సచిన్ రికార్డు

### సచిన్‌కు భారత్‌రత్న ?

| సచిన్ కెరీర్ | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | మ్యా | ప | అ.స్కో | సగటు | సెం | అ.సెం |
| వన్డేల్లో | 442 | 17598 | 200 | 45.2 | 46 | 93 |
| టెస్టుల్లో | 166 | 13447 | 248 | 55.56 | 47 | 54 |

అలెగ్జాండర్ ఫ్లెమింగ్ పెన్సిలిన్‌తో మానవాళి చరిత్రను మరో మలుపుతిప్పినప్పుడు... రైట్ బ్రదర్స్ విమానంతో మనిషి ఊహలకు రెక్కలు తొడిగినప్పుడు... నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చందమామపై తొలిసారిగా కాలు పెట్టినప్పుడు... జిమ్ హిన్స్ వందమీటర్ల పరుగుకు కళ్ళాలు వేసి తొలిసారిగా 10 సెకన్ల కంటే తక్కువకు లాక్కొని వచ్చినప్పుడు... ప్రత్యక్షంగానో ... పరోక్షంగానో ఆ క్షణాలను అనుభవించినవారెంత పులకించారో తెలీదు గాని... బుధవారం గ్వాలియర్‌లో సచిన్ టెండూల్కర్ సాధించిన వన్డే ద్విశతకాన్ని కనులారా చూసిన క్రీడా ప్రేమికులు మాత్రం అంతటి మహదానందాన్ని అనుభవించారు.

ఇదేదో అల్లాటప్పా జట్టుపై చేసిన రికార్డు కాదు... బలమైన దక్షిణాఫ్రికాపై చేసింది ! ఇదేదో ఓవర్లన్నీ తిని చేసింది కాదు... బంతుల వేగాన్ని వెనక్కినెడుతూ కేవలం 147 బంతుల్లో ముగించింది! ఇదేదో అలసిసొలసి సహకార వాయిద్యాల (బైరన్నర్) సాయంతో పడుతూ లేస్తూ చేసింది కాదు... ఏ మాత్రం తొణక్కుండా ఒక్కటైనా ప్రాణదానం లేకుండా సాధించింది! అతని ఆటను అందులోని ఓపికను... ఆ షాట్లను... అందులోని సొగసును.... తరగని తపనను... చెరగని ఏకాగ్రతను... చూస్తుంటే అతను 442 మ్యాచ్‌లు... 431 ఇన్నింగ్స్‌ల అనుభవజ్ఞుడనీ... వన్డేల్లోనే 17598 పరుగులు చేశాడనీ... సెంచరీ (46)ల అర్ధసెంచరీకి.. అర్ధసెంచరీ (93)ల సెంచరీకి చేరువలో ఉన్నాడనీ ఎవ్వరూ అనుకోలేరు. 36 ఏళ్ళకే ఆటలో ముసలివాడిగా మారినా... పరాచికానికి తోటివారితో తాతగా పిలిపించుకున్నా మనసు కోడెద్దేననీ... అదింకా ఉరకలేస్తోందనీ... ఆగకుండా ఆడబుద్దేస్తోందనీ గ్వాలియర్‌లో ఢంకా భజాయించి మరీ చాటి చెప్పాడు లిటిల్ మాస్టర్!

నాలుగొందలు సాధించిన్నాడు ఆంటిగ్వాలో బ్రయాన్ లారా ఎగిరి గంతులేశాడు. పదికిపది వికెట్లు తీసిన్నాడు కోట్లాలో అనిల్ కుంబ్లే సైతం ఆనందాన్ని దాచుకోలేకపోయాడు. కానీ ప్రపంచ క్రికెట్ చరిత్రలో ఇంతదాకా తన ముందు తరానికీ... తన తర్వాత వచ్చిన వారికీ సాధ్యంగాని వన్డే ద్విశతకాన్ని సాధించిన ఆ క్షణాన... సచిన్ స్పందన చూడండి... అదేదో తనకెన్నాళ్ళగానో బాకీ ఉన్నట్లు... ఇవాల్టికి దక్కినట్లు.... భావోద్వేగాలకు అతీతమైన ఓ అణకువ... దాని వెనక మౌనంగా వినిపిస్తూంది వరల్డ్ కప్ కుకువ! మరిక మిగిలిందదే కదా!

### ఇప్పటి వరకు భారత్‌రత్న గ్రహీతలు


| | |
|---|---|
| సి. రాజగోపాలచారి | (1954) |
| ఎస్. రాధాకృష్ణన్ | (1954) |
| సి.వి. రామన్ | (1954) |
| జవహర్ లాల్ నెహ్రూ | (1955) |
| భగ్‌వాన్ దాస్ | (1955) |
| ఎమ్. విశ్వేశ్వరయ్య | (1955) |
| గోవింద్ వల్లభ్ పంత్ | (1957) |
| డి.కే. కర్వే | (1958) |
| బి.సి.రాయ్ | (1961) |
| పి.డి. టండన్ | (1961) |
| డా॥ రాజేంద్ర ప్రసాద్ | (1962) |
| జాకీర్ హుసేన్ | (1963) |
| పి.వి. కానే | (1963) |
| లాల్ బహాదూర్ శాస్త్రి | (1966) |
| ఇందిరా గాంధీ | (1971) |
| వి.వి. గిరి | (1975) |
| కె. కామరాజ్ | (1976) |
| మదర్ తెరెసా | (1980) |
| వినోభా భావే | (1983) |
| ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ | (1987) |
| ఎం.జి. రామచంద్రన్ | (1988) |
| డా॥ బి.ఆర్. అంబేడ్కర్ | (1990) |
| డా॥ నెల్సన్ మండేలా | (1990) |
| రాజీవ్ గాంధీ | (1991) |
| సర్దార్ వల్లభాయ్ పటేల్ | (1991) |
| మోరార్జీ దేశాయి | (1991) |
| జె.ఆర్.డి. టాటా | (1992) |
| సత్యజిత్ రాయ్ | (1992) |
| మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ | (1992) |
| అరుణ అసాఫ్ అలీ | (1997) |
| గుల్జారి లాల్ నందా | (1997) |
| ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ | (1998) |
| ఎం.ఎస్. సబ్బులక్ష్మి | (1998) |
| సి. సుబ్రహ్మణ్యం | (1998) |
| జైప్రకాశ్ నారాయణ్ | (1999) |
| అమరత్య సేన్ | (1999) |
| రవి శంకర్ | (1999) |
| గోపీనాత్ బర్‌దోల్‌డు | (2001) |
| ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ | (2001) |
| లతా మంగేశ్వర్ | (2001) |
| పండిత్ భీమ్‌సేన్ జోషి | (2008) |

"క్రికెట్లో మరో అత్యున్నత శిఖరాన్ని అధిరోహించాడు సచిన్, డబుల్ సెంచరీ సాధించి మరో మైలురాయి నెలకొల్పాడు. యువక్రికెటర్ల ముందు కఠిన రికార్డులనే ఉంచాడు"



\- రాష్ట్రపతి ప్రతిభాపాటిల్

"అద్భుత ఘనత. సచిన్ అందరికి మార్గదర్శకంగా నిలిచాడు. అతను సాధించిన దానిపట్ల భారతీయులందరూ గర్విస్తున్నారు



\- ప్రధాని మన్మోహన్‌సింగ్

# స్వర్ణయుగపు ధృవతార పద్మనాభం



తెలుగు సినీ స్వర్ణయుగంలో దేదీప్యమానంగా వెలిగిన మరో ధృవతార రాలిపోయింది. హాస్యనందనవనంలో దశాబ్దాలు ప్రకాశించిన ఆ తార మరెవరో కాదు పద్మనాభం ఆహ్లాదభరి తమైన హాస్యానికి పాత చిత్రాలు ఓ సంకేతంగా నిలుస్తాయి. తనదైన శైలిలో అభినయాన్ని పలికించి ప్రేక్షకులను ఎంతగానో అలరింపచేసిన పద్మనాభం యిక లేరన్న వార్త సినీలోకానికే కాదు ప్రేక్షకలోకం కూడా జీర్ణించుకోలేకపోతుంది. హాస్య నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా పద్మనాభం ఎన్నో అద్భుతాలను సృష్టించారు. చిన్నతనంలో చదువుపట్ల అంతగా ఆసక్తి కనబరచలేదు. ఎంతసేపు సినిమానే లోకంగా ఉండేది. తనకున్న అభిరుచితో చదువును వదిలిపెట్టేసి 1943లో చెన్నై చేరారు. అదేసమయంలో నటి కన్నాంబ 'పాదుకా పట్టాభిషేకం' అనే సినిమాను సొంతగా నిర్మిస్తుండగా, ఆమెను కలిసి సినిమా పట్ల తనకుగల ఆసక్తిని వివరించారు. దాంతో ఆమె తమ సంస్థ కార్యాలయంలోనే పద్మనాభంకు వసతి కల్పించారు. అదే చిత్రంలో "పడవెళ్లి పోతోంది ఓడి ఓడిగా సాగి." అనే కోరస్ పాట పాడారు. ఇక ఆయన తొలి చిత్రం 'మాయాలోకం'. 13 ఏళ్ళ ప్రాయంలోనే బాల నటుడిగా ఆయన అరంగ్రేటం జరిగింది. ఆ తర్వాత 'త్యాగయ్య', 'ముగ్గురు మరాఠీలు', 'నారాదా నారది', 'యోగి వేమన' వంటి సినిమాల్లో ఆయన నటించారు. సాంఘిక, జానపద పాత్రల్లోనే కాదు పురాణ చిత్రాల్లో కూడా ఆయన చక్కటి హాస్యాన్ని పండించారు. పురాణాల్లోని నారదుడి పాత్రలో ఎంతటి హాస్యం తొణికిసలాడుతుందో వేరుగా చెప్పనక్కరలేదు. ఆ పాత్రలో కూడా ఆయన మెప్పించారు. 'కృష్ణప్రేమ', 'సతీతులసి', 'ప్రమీలార్జునీయం' వంటి చిత్రాల్లో ఆయన నారదుడిగా నటించారు. నటుడిగా ఆయనది ఓ సువర్ణాధ్యాయం అయితే దర్శక, నిర్మాతగా ఎన్నటికీ మరచిపోలేని చిత్ర మణిమకుటాలకు అందించారు. ఎన్.టి.ఆర్., సావిత్రిలతో నిర్మాతగా ఆయన తీసిన 'దేవత' చిత్రం నాటికీ, నేటికీ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూనే ఉంది. శోబన్ బాబు నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయనతో 'పొట్టిప్లీడర్' అనే చిత్రం ద్వారా ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యంను గాయకుడిగా పరిచయం చేశారు. 'శ్రీరామకథ' అనే చిత్రం ద్వారా తొలిసారిగా పద్మనాభం దర్శకుడయ్యాడు. ఆతర్వాత 'కథా నాయిక మొల్ల', 'మాంగల్యభాగ్యం' వంటి సినిమాలకు ఆయన దర్శకత్వం వహించారు. 'కథానాయిక మొల్ల'కు బంగారు నంది వచ్చింది. 'జాతకరత్నం మిడతంబొట్లు' చిత్రంలో కథానాయకుడిగా పద్మనాభం నటించారు. కొత్త కళాకారులను, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించడంలో కూడా పద్మనాభం ఎంతో చొరవచూపేవారు. వేటూరిని రచయిత గాను, గీతాంజలిని నటిగాను ఎంతో ప్రోత్సహించారు. తెలుగు సినీ పరిశ్రమలో హాస్యనటులకే కాదు సొంతగా మంచి చిత్రాలను రూపొందించి దర్శక, నిర్మాతలకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలిచిన పద్మనాభం లేనిలోటు చిత్ర పరిశ్రమకు పూడ్చలేనిది. చిత్ర పరిశ్రమలో ఎంతో ఎత్తుకు ఎదిగినప్పటికీ, ఆర్థికంగా ఎంతో చితికిపోయారు. కొందరు తారల మాదిరిగా ఆయన ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారింది. దాంతో కొందరు ప్రముఖులు ఆయనకు ఆర్థికంగా చేయూతనిచ్చారు కూడా. అయితే ఆయన మంచి ఆరోగ్యవంతుడు. వృద్ధాప్యంలో కూడా అవకాశం వచ్చిన సినిమాలు, సీరియల్స్ లో కూడా నటించారు ఆ మధ్య 'చక్రం', 'టాటాబిర్లా మధ్యలో లైలా' తదితర సినిమాల ద్వారా ప్రేక్షకులకు మళ్లీ ఆయన కనువిందు చేశారు.

**శ్రద్ధాంజలి**

**హాస్య పితామహుడు శ్రీ పద్మనాభం గారి ఆత్మకు శాంతి కలగాలనీ,
వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని
ఆంధ్ర మహాసభ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుంది.**

# శ్రద్ధాంజలి



**కీ॥శే॥ కడియాల సత్యనారాయణ**
**1919 - 2010**

మహాసభ జీవిత సభ్యులైన **శ్రీ పి.ఆర్. రావు** గారి మామయ్య **శ్రీ కడియాల సత్యనారాయణ,** (**Ex. MLA** టంగుటూరు) గారు తేది **06-01-2010** రోజున స్వర్గస్తులైనందుకు చింతిస్తున్నాము.

భగవంతుడు అతని ఆత్మకు శాంతి కల్గించాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఆంధ్ర మహాసభ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము.

# శ్రద్ధాంజలి



**కీ॥శే॥ కె.ఆర్. సాంబశివరావు**

మహాసభ జీవిత సభ్యులైన **శ్రీ కె.ఆర్. సాంబశివ రావు** గారు తేది **04-12-2009** రోజున స్వర్గస్తులైనందుకు చింతిస్తున్నాము.

మరియు


మహాసభ జీవిత సభ్యులైన శ్రీ డి.ఎస్.ఎన్ మూర్తి గారి తల్లి **శ్రీమతి శేషమ్మ** గారు తేది **06-01-2010** రోజున స్వర్గస్తులైనందుకు చింతిస్తున్నాము.

భగవంతుడు వారి ఆత్మకు శాంతి కల్గించాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఆంధ్ర మహాసభ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము.

మహారాష్ట్ర రాజ్య గృహనిర్మాణ శాఖ సహాయక మంత్రి వర్యులు

# గౌ॥ శ్రీ సచిన్ భావు అహీర్ గారికి

# జన్మదిన శుభాకాంక్షలు



21 మార్చి



భోగ సహదేవ్



గుంటుక పరశురాం



వేముల మనోహర్



శెకెల్లి రాములు


With Best Compliments from
LARSEN & TOUBRO
PBEL
Property Development
తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు
We wish you a happy Ugadi
Gold @ of Silver
good decisions make you proud over the time
PBEL CITY
Where Nature & Luxury Co-exist
Ultra modern Integrated Township
World Class Lifestyle
2 & 3 BHK Apartments
360 Degrees Lung Space
Equi distant from Gachibowli, Banjara Hills & Airport
Serene Surroundings
International Standard Amenities
Shear Wall Technology
Intelligent Space Planning
Construction by L & T
Globally experienced Team
Safe, Healthy & Green Environment
call us 040-39 15 15 15
+91 9701222774
+91 9701602225
Visit model apartments at :
PBEL Property Development (India) Pvt. Ltd.,
Plot No. 69 & 70, Kavuri Hills,
Madhapur, Hyderabad - 500 033, India.
A Joint Venture of
PBC
ELECTRA REAL ESTATE
INCOR
London - Las Vegas - New York - Toronto - Zurich - Hyderabad
www.pbel.in ask@pbel.in